www.kalamjyothi.com


# కలంజ్యోతి

రేపటి కోసం

గురువారం

01 జూన్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం

2లో



రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

వారంలో రెండుసార్లు

## ఎగ్ బిర్యానీ

బడిగంట తరహాలో బెల్స్

## సెల్ఫీ విత్ అంగన్ వాడీ



## జిలుగు విత్తనాలనమ సద్వినియోగం చేసుకోవాలి


*మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి*

**కలంజ్యోతి, రుద్రంగి :** రైతులు జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ డెరైక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిలుగు విత్తనాల పంపిణీ కేంద్రాన్ని మహిళా సంఘాల సి.సి పరుశురాం, వి.ఓ.ఏ పిడుగు రజిత ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డెరైక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిలుగు విత్తనాలు ఎరువు రూపంలో ఉపయోగపడి, పంట దిగుబడిని పెంచుతాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా రైతులకు ఈ విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు భూమయ్య, రాజారాం, మహేష్, మోహన్, వంశీ, గంగస్వామి, నారాయణ, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో

**కలంజ్యోతి, గీసుకొండ :** మండల పరిషత్ కు కొత్తగా వచ్చిన ఎంపీవో శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని గ్రామ పంచాయతీ కారోబార్లు వారికి స్వాగతం పలుకుతూ శాల్వ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కారోబార్ల సంఘం జనరల్ సెక్రెటరీ ఎండి అలీ, శంకర్, రమేష్, కనకాచారి, మల్లయ్య, రాజు, రాజు, ఎండి రఫీ పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల మహోత్సవం

*హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జి హన్మంత్‌రెడ్డి*

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** చింతల్ డివిజన్ రోడ మేస్త్రి నగర్ లోని మధుర మీనాక్షి, వీరభద్ర స్వామి వారి బోనాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జి హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
ఇకపై అంగన్ వాడీ కేంద్రాల్లో వారంలో ఒకటి రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూ మార్చబోతున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. అంగన్ వాడీల్లో చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని చెప్పారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్ వాడీ కేంద్రాల్లో అందిస్తున్న విద్యను, ఆరోగ్య భద్రతను మెరుగుపరుచుకునే లక్ష్యంతో కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన మేధోమధన సదస్సులో సీతక్క మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు నేల మీద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



### బడి గంట తరహాలో బెల్స్..

అంగన్ వాడీ కేంద్రాల్లోనూ బడి గంట తరహాలో బెల్సును తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నామని సీతక్క తెలిపారు. ఇలా గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని టీచర్లు, హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. మీ అనుభవాలు, ఆలోచనలు, ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను తెలుసుకునేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులను ఉద్దేశించి చెప్పారు. మీరు వ్యక్తపరిచిన అభిప్రాయాలను క్రోడీకరించి, నిపుణులు మేధావులతో చర్చించి అంగన్వాడీల సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అంగన్ వాడీ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కారణంగా నియామకాల ప్రక్రియ కాస్త ఆలస్యమైందన్నారు. త్వరలో ఆ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపుకు, మేధో వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్లే స్కూల్ లకు దీటుగా అంగన్ వాడీలను సిద్ధం చేసి తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామన్నారు. చిన్నారుల చదువు, సౌకర్యం, ఆటవిడుపు కోసం 57 రకాల వస్తువులను అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ లకు నమ్మకం కలిగించేలా సిబ్బంది పని చేయాలని సూచించారు.

### సెల్ఫీ విత్ అంగన్ వాడీ..

అంగన్ వాడీ లు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సెల్ఫీ విత్ అంగన్ వాడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంగన్ వాడీ ల్లో అడ్మిషన్లు పెంచేందుకు అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్ ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించారు. కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు, ట్రాన్స్ జెండర్ ల ఆత్మగౌరవాన్నీ పెంపొందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న అంగన్ వాడీ భవనాలను ఒకే మోడల్ లో నిర్మించాలని సూచించారు.

# మాదక ద్రవ్యాల నిషేధంపై విస్తృత ప్రచారం

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావ వంతంగా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో ప్రచార రథాన్ని ఆమె ప్రారంభించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివా హాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ప్రగతి రథం ప్రజా చైతన్యం ప్రచార రథయాత్ర ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశన మవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్




జిల్లా ఏర్పాటు చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలి పారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఈ.విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి 3
గురువారం 05.06.2025 General News



# బంగారం మరింత ప్రియం..

▸ ఒక్క రోజే రూ. 430 పెరిగిన తులం గోల్డ్ ధర ▸ కిలో వెండిపై రూ. 1000 పెంపు

కలంజ్యోతి, హైదరాబాద్ : బంగారం ధరలు కొనుగోలుదారులకు షాకిస్తున్నాయి. రోజు రోజుకూ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తులం బంగారంపై రూ.430 పెరిగింది. హైదరాబాద్ లో గురువారం 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,960, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,130 వద్ద ట్రేడ్ అవుతోంది. గోల్డ్ ధరలతో పాటు వెండి ధరలు కూడా స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 400 పెరిగింది. దీంతో రూ. 91,300 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 430 పెరిగింది. దీంతో రూ. 99,600 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇదే



ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,450 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99,750 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం బాటలోనే వెండి ధరలు పయనిస్తున్నాయి. గురువారం కిలో వెండిపై రూ.1000 పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో కిలో వెండి ధర రూ. 1,14,000 వద్ద అమ్ముడవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ.2000 పెరిగింది. దీంతో రూ.1,04,000 వద్ద ట్రేడ్ అవుతోంది.



### భూ సమస్యలు పరిష్కారానికే

## రెవెన్యూ సదస్సు

### హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని హత్నూర మండలం పరిధిలో ని నాగారం రొయ్యపల్లి గ్రామాలలో బుధవారం భూభారతి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు ఉంటే గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం జరిగేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు అధికారులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** హత్నూర మండల పరిధిలో ని నస్తీపూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రం వద్ద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయి. ప్రమాదం ఏ విధంగా సంభవిస్తుందో తెలియక రైతులు భయం భయంగా గడుపుతున్నారు. పంట చేలకు రాకపోకల సందర్భంగా భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా.. పట్టించుకున్న పాపాన లేదన్నారు. నస్తీపూర్ విద్యుత్ అధికారి నవీన్ ను పలుమార్లు మరమ్మత్తు చేయాలని కోరినా.. ఫలితం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పై అధికారులు సంబంధిత అధికారులు చొరవ చూపి వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## దురుసుగా పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ జానకీషర్మిల



కలంజ్యోతి, నిర్మల్ : పోలీసులు ప్రజలతో మమేకమై ఉండాలని, క్రమశిక్షణారహిత చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ జానకి షర్మిల స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి నిర్వహించిన సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఖానాపూర్ మండలం పాత ఎల్లపూర్ ఘటన పై ఆరా తీశారు, జిల్లాలో ఇంకెప్పుడు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకూడదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎవరైనా క్రమశిక్షణ రహిత చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన తరుణంలో జరిగిన ఈ ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. జిల్లాలో ఇంకెప్పుడు ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని పోలీసు అధికారులను హెచ్చరించారు.



## నిత్యవసర వస్తువుల పంపిణీ

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో గల జీహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో అమెజాన్ కంపెనీ సహకారంతో సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం రోజూ తెల్లవారుజామున నుంచి కష్టపడుతున్నారు. వారివల్లే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి. పారిశుధ్య కార్మికులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, సుమన్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్ జిహెచ్ఎంసీ సిబ్బంది భారత, కిస్తయ్య, మల్లేష్,,అమెజాన్ సంస్థ ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విద్యాకమిటీ మాజీ చైర్మన్ వేములపెల్లి కుమారస్వామి, వేములపెల్లి శివకృష్ణ, ముదిగొండ రాజు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ పథకాలకు, ప్రజాపాలనకు ఆకర్షతులై బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి, పండుగ రాజు, చేలాగోల రాజు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ ఫిర్యాదుల స్వీకరణ

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా బైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ జానకీ షర్మిలా ఆధ్వర్యంలో బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి బైంసా సబ్ డివిజన్ పరిధిలోని అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. షీ టీమ్ సిబ్బందితో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. భైంసాకు చెందిన దంపతులు కుటుంబ కలహాల వల్ల కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. షీ టీం కౌన్సెలింగ్ ద్వారా వారు కలిసి పోయారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదుల పురోగతిపై ఎస్పీ భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ తోచర్చించారు. కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, నైలు, మల్లేష్, ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్సై లు శ్రీనివాస్, శంకర్, మహిళా ఎస్ఐ పెర్సిస్, షీ టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్ చార్జీ రఘువీర్ పాల్గొన్నారు.

# పోలీసు జులుం

- భూ భారతి సదస్సులో రైతును లాక్కెళ్లిన ఏఎస్సై
- దిద్దుబాటు చర్యలు చేపట్టిన జిల్లా అధికారులు



**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రభుత్వం చేపట్టిన భూ భార తి సదస్సులో రైతును గ్రామ పంచాయతీ కార్యాల యం నుంచి ఒక ఏఎస్సై స్థాయి అధికారి బయట కు తోసేసిన ఉదంతం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చోటు చేసుకుంది. గ్రామ పంచా యతీ కార్యాలయంలో తహసీల్దార్ సుజాత, రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో భూ భారతి సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో పలు వురు రైతులు తమ సమస్య చెప్పుకొనేందుకు వచ్చారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన దాదాపు 70 ఏళ్ల వృద్ధ రైతు అల్లెపు వెంకటి వచ్చి సమస్య చెప్పుకొనేందుకు ప్రయత్నం చేసాడు. అయితే ఒకరి తరువాత ఒకరు క్యూ వచ్చి దర ఖాస్తు ఇవ్వాలని అధికారులు చెప్పారు. దీనితో రైతుతో వాగ్వివాదం జరిగింది. అక్కడే ఉన్న ఏఎస్ఐ రాంచందర్ ఆ రైతుకు నచ్చ చెప్పక పోగా కనీసం వయసును కూడా పరిగణనలోకి తీసుకో కుండా ఆ వృద్ధ రైతును బయటకు గెంటేశారు. ఇదిలా ఉండగా ఈ అంశంపై వీడియో ఆధారం ఉన్నప్పటికీ తహసీల్దారు సుజాత మాటాడుతూ తాము సిబ్బంది తో పాత ఎల్లాపూర్ రైతు భారతి సదస్సు నిర్వహించామని. సదరు బైతు నేరుగా లోపలికి వచ్చాడన్నారు. అతని వద్ద దరఖాస్తు లేకపోవటంతో తీసుకొని రావాలని చెప్పమన్నారు. ఆయన వినకపోవటంతో ఏఎస్ఐ బయటకు పంపారని చెప్పటం విశేషం.

**ఏఎస్ఐ సస్పెన్షన్**

ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ కావటంతో ఉన్నత అధికారులు వెంటనే స్పందించారు. ఘటనకు బాధ్యుడైన ఏఎస్ఐ రాంచందర్ ను సస్పెండ్ చేయాలన్న మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సస్పెన్షన్ విధించారు.

**రైతు దురుసుగా ప్రవర్తిస్తే పోలీసు సస్పెన్షన్ ఎందుకు..**

కాగా ఈ ఘటనలో పోలీసు మార్కు పెత్తనం కొట్టొచ్చినట్లు కనబడుతుండగా సాక్షాత్తు తహసీల్దారు సైతం రైతు దురుసుగా ప్రవర్తించాడని చెబుతుండటం అనుమానాలు తావిస్తోంది. ఇదిలా ఉంటే రైతు దురుసుగా ప్రవర్తిస్తే ఎ ఎస్సైని సస్పెండ్ చేయటం ఎందుకని ప్రజానీకం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయండి

## మంత్రి పొన్నం ప్రభాకర్



**కలంజ్యోతి, హైదరాబాద్ :** మృగశిర కార్తి సందర్భంగా ఈనెల 8న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉబ్బస రోగులకు బత్తిన కుటుంబం చేపట్టనున్న చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్లు సాయికుమార్, ఇతర అధికారులతో కలిసి ఆయన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించారు . ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు. చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉబ్బస రోగుల కోసం 1.5 లక్షల చేప పిల్లలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చేప ప్రసాదం పంపిణీలో భారీకెడ్లు, క్యూ లైన్ లో ఇబ్బందులు, భద్రత ఏర్పాట్ల గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు . రెండు రోజుల ముందు నుంచే రోగులు ఎగ్జిబిషన్ మైదానానికి వచ్చే అవకాశం ఉందని, అందరికీ తాగునీరు, వైద్య సౌకర్యం, ఏర్పాటు చేయాలన్నారు.

## అంతా బానే ఉంది

# కానీ..

బాలీవుడ్ ఫైర్ పటాక పూనమ్ పాండే గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. నిత్యం సోషల్ మీడియలో ఏదో ఒక వివాదంతో వైరల్ అవుతునే ఉంటుంది. హీరోయిన్‌గా కన్నా సోషల్ మీడియా ప్రభావంతోనే ఈ ముద్దుగుమ్మ ఫుల్ ఫేమస్ అయింది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న వీడియోలో.. పూనమ్ పాండే వడా పావ్ కోసం ముంబాయి వీధుల్లో చక్కర్లు కొడుతోంది. స్వయంగా తానే వచ్చి వడా పావ్‌ను కొనుక్కొని రోడ్డు పైనే తింటుంది. ఇక ఆమెను చూసిన వారు తనని ఫొటోస్ వీడియోస్ తీసుకోవడం స్టార్ట్ చేశారు. ఇక ఆ టైంలోనే అక్కడికి ఓ చిన్న పిల్లవాడు వచ్చి తనను తదేకంగా చూస్తూ ఉండగా ఆమె తన దగ్గరికి తీసుకోవాలని ట్రై చేసింది. బట్ వాడు భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అలా కాసేపు ఈ బ్యూటీ రోడ్డు మీద వడాపావ్ తింటూ వారితో ముచ్చటించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట హల్ చల్ అవుతుండగా.. నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. 'అంతా బానే ఉంది కానీ మరీ అంత బోల్డ్ షో చేయడం అవసరమా?' అని, నువ్వు సూపర్ అని కామెంట్స్ చేస్తున్నారు.

